శ్రీరస్తు.

బోపీడాసు.

ప్రహసనము.

వడ్డాది శేషగిరిరావుగారిచే

రచియింపఁబడినది.



ప్రకాశకుఁడు:

కొండపల్లి వీరవెంకయ్య,

బుక్సెల్లర్ అండ్ పబ్లిషరు,

రాజమండ్రి.



శ్రీహనుమాన్ ప్రెస్‌యందు ముద్రితము,

రాజమండ్రి.

1935

[దీని వెల 0—6—0

శ్రీరస్తు.

టోపీదాసు.

మొదటి రంగము.

(విశాఖపట్టణమునందలి యొక వీధి)

(టోపీదాసను మారు పేరుగల రామదాసు ప్రవేశించును)

వారే ! వ్వా! ఏమి చిత్రమైన జీవనం చేస్తున్నానండి. నాసంగతి తలచుకుంటే నాకే నవ్వొస్తోంది. ఉహో ! యిల్లాంటి బ్రతుకదివరలో యెవరైనా బ్రదికేరు ! వూరులేదు, పేరులేదు, ఉద్యోగం లేదు, సద్యోగం లేదు. వుండంటే వుంది. లేదంటే లేదు. ఏమి లేకపోయినా మంచి తెలివితేటలు మాత్రం యిచ్చేడు దేవుఁడు, అందుచేతనే కొంతవరకిల్లా ఏదో మహారాజులాగ — కాలం వెల్లబుస్తున్నాను చూడండి—నామాయల్లో పడని వాళ్ళున్నా — మంచినీళ్లు త్రాగనివాళ్లున్నా లేరు—టోపీదాసన్న బిరుదుకు నేనే తగేను — నా కాబిరుదు తగింది. కాని నిన్న నేకొట్టిన పల్టీకి "నీ వాబిరుదు లోకకు తగవురా చచ్చుపీనుగా!" అంటోంది—అంతరాత్మ అయిందేదో ! యింకోటిలే ! నిన్న ఆప్టీషియన్ అంటూ ఆ నిర్భాగ్యుడు వచ్చి నేను పట్టుకు వెళ్ళిన కంటిజోళ్ళవి వుత్తిగ్లాసస్ అని ప్రూఫ్ చేసేడు కాని లేకపోతే దొరగారు నన్నింతో లెంపకాయ కొట్టేరు. ప్రస్తుతంలో యెల్లాగయినా ఆ ఆప్టీషియన్ గాడికి మంచి టోపీ వేసి మళ్లీ నాబిరుదును సార్థకం చేసుకోవాలి—మళ్లీ పుటములో బెట్టి కాల్చి—నూడ్చినట్టుగా చెయ్యాలి, అందాకా నాకు నిద్రపట్టదు— నోటిలోకి ఒక్క సోడాబాటి లన్నాపోదు—చివరకు ముక్కురంధ్రాల గుండా ఒక్కబీడి పొగన్నారాదు—ఆహా—రాదు. అంతమట్టుకు నిజము. నాఅవమానము యిప్పు డెల్లాగాతీర్చుకోవడమాని ఆలోచిస్తు

న్నాను. (కొంతవడి యోచించి) ఆ ! నిన్న వా డెవళ్ళతోటో అంటున్నాడు. " రేపురండి ! ఒక డజను కౌండుగ్లాసెస్ యిస్తాను " అవి యిచ్చేడో ! లేదో ! అదృష్టాన్నిగురించి ఆనక ఆలోచిద్దాం. ముందు గ్రంథంలోకి దిగి అడ్డంగా నరుక్కొస్తే సరి. అదే బయలుపడుతుంది. సరి ! యిదేకద వాడిల్లు (గుమ్మమువద్దకు బోయి) " సర్ ! సర్ ! అయ్యా ! ఏమండి "

(లోపలినుండి ఎవరు వారు !

" వారు ! వీరే ! "

" వీరేలంటే ఎవరండి ! మీపేరు? "

" టి. దాసు అంటారండి ! " వారితో పనివుండి వచ్చాను.

" ఇంట్లో లేరు ? మళ్ళీరండి. "

" (తనలో) ఆహా ! ఏం, చులాగ్గా చెప్పిందండి ! మన పాచిక పడదుకాబోలు ! "

(లోపల) ఒదినా ! ఎవరో వస్తారు—వారికి బల్లమీదవున్న కౌండుగ్లాసెస్ డజను యివ్వండి అని అన్నయ్య చెప్పేడుకాదు—ఈయన ఆయనే ఏమో?

" అయితే తలుపుతీసి కనుక్కో ! "

" (ఇంతలో తలుపుతీసుకుని ఒక బాలవితంతువాలు బయటకు వచ్చి) " ఏంపనిమీద వచ్చేరండి " అని ప్రశ్నించును.

దాసు—నిన్న కౌండుగ్లాసెస్ యిస్తామని సొమ్ము తీసుకున్నారు. యిప్పుడుబండికి వెళ్ళిపోతున్నాను. ఆయన యెన్నిఘంటలకు వస్తారు ?

బాల—ఒంటిఘంటకు కాని రారు. మీపేరు టి. దాసుగారా ! " టి " అంటే !

దాసు—టి అంటే టి ! కాఫి, టి, కోకో టి కాదు. యింగ్లీషు అక్షరాల్లో వుంటే టి !

బాల—(ముఖము బిగించుకొని) మేము ఆడవాళ్ళ మని మీరు మహా చదువుతున్నారు. మాకామాత్రము తెలుసును.

దాసు—అయితే తెలుసుండి యెందుకు అడిగేరు. మేము మొగవాళ్ల మనా?

బాల—యింటిపేరు యేమిటండి?

దాసు—(గట్టిచిక్కు తెచ్చింది) ఆ! మాయింటిపేరు చెప్ప కూడదు. అది క్రిస్టియన్ నేము.

బాల—టి. దాసుగా రన్నారుకదా! క్రిస్టియన్సులో దాసు లుంటారా!

దాసు—(తనలో) అమ్మో! పట్టిందిరా తప్పు! నీవి తన్నాదియ్య (ప్రకాశముగా) దాసేమిటి! మీరు పొరపాటుపడ్డారు. టి. డోస్ అన్నాము కాని దాసనలేదే!

బాల—అల్లాచెప్పండి! మీరు మాఅన్నయ్య వచ్చేదాకా కనిపెట్టుకొని వుండనక్కరలేదు. మమ్మల్ని యిమ్మనిచెప్పి వెళ్ళి పోయినాడు.

(అని లోనికిపోయి తెచ్చియిచ్చును. రామదాసు వాటితో నిష్క్రమించును.)

రెండవ రంగము.

(విశాఖపట్టణమునందలి బజారు.)

(ఒకసాహేబు పీచుమిఠాయిని అమ్ముచు ప్రవేశించును.)

(పాట—హిందుస్తానీ మట్టు.)

పీచుమిఠాయిర బాబా - దూదీ మిఠాయిరా -

పీచీచు మిఠాయిరాబాబా - దూదీమిఠాయిరా॥

అవుపేడ | దూదిపేడ | అన్నివేసి కలసినట్టి ॥హావుపేడ॥

జోహో ! హోవ్రుపేడ ! ఆహో దూదిపేడ ॥పిహీంచుమిఠాయి॥
దూదిపేడ ! గేదిపేడ దుమ్ముపేసి కలిపినట్టి ॥ దూదిపేడ ॥
పిహీంచు యిహింహి పిహీంచు అహాహ పిహీంచుమిఠాయిర బాబా
దూహిందీ మిఠాయిరా॥

ఏవండో సాహేబుగారూ ! ఒకకానీ మిఠాయి యివ్వరూ !

"ఒరేయి ! దాసూ !"

దాసు—ఓహో! వెంకట్రావా! ఎక్కడనుంచి యీరాక!

వెంక—ఏముంది పనా! పాటా! ఉల్లా వ్రూరంతా ఒక రవ్వుంఢా కొట్టి యిల్లా వస్తున్నాను.

దాసు—నువ్వునాకు యిక్ ఫర్ మేసను బ్యారియోలాగు సర్వే చేస్తూవ్రుండు. నీకెప్పుడైనా వ్రుపకారం చేస్తాను.

వెంక—అదేమిటిరా! అక్కడ అంతమంది జేరెను!

దాసు—ఏదో పీచుమిఠాయిట! ఒక సాహేబు దెచ్చి అమ్ముతున్నాడు.

వెంక—దాసూ! నాకు మిఠాయి కొంచెం కొనిపెట్టవా! నోఁసి మి బాగులేదు.

దాసు—దిక్కులేని దివాణానికి అంతా యిల్లాంటిరకమే జేరుతుంది. నాకంటె పాపరువునువ్వు! నీకంటె పాపరునినేను మనం యిద్దరికె తగింది.

వెంక—ఒరేయి! నావంటివాడు అడిగినందుకైనా కొనిపెట్ట వచ్చునురా.

దాసు—దానికేమిగాని వ్రూళ్లో విశేషా లేమిటిరా!

వెంక—ఏమున్నాయి మన అప్పీపియన్ని యెరుగుదుకదా.

దాసు—ఆ! విన్నానుకాని అంత పరిచయములేదు. వాడి గొడవ యేదైనా వచ్చిందేమిటి!

వెంక — ఎవడో వాళ్ల ఆడంగులకు మంచిటోపీవేసి పన్నెండు రాండుగ్లాసెస్ పట్టుకుపోయేడట. గోలెడుతున్నారు.

దాసు — హలో! బలే! చిత్రంగావుందే!

వెంక — చిత్రంగానే వుందికాని ! ఆ ఆ సహాయ శూరుడవు నువ్వుకాదుకదా !

దాసు — ఛీ ! నేనిల్లాంటి నీచపుపనులు చెయ్యనురా ! నువ్వు నామీదే అనుమానపడ్డావా'

వెంక — లేదురా! వూరికే అన్నాను. యిప్పుడు నీచుమిఠాయి కొనిపెడతావా! నాతఫాకా చూపించమన్నావా!

దాసు నాదగ్గర యిప్పుడొక్క దమ్మిడీలేదు.

వెంక — వెధవదమ్మిడీలు, డబ్బులు ఎవళ్లకు కావాలిరా! నువ్వుతల్చుకుంటే ఆమిఠాయిఅంతా పట్టుకొస్తావు. నీమహిమ నేనెరంగినూ!

దాసూ — నువ్వింత పెంకిపట్టు పడుతోంటే యేంచెయ్యను. సరే నువ్విక్కడవుండి నీబుద్ధిబలం వుపయోగిస్తూ తగినట్టుటంకంపొళ్లు వేస్తూ! అదెంతపని.

వెంక — అల్లాగే.

(రామదాసు మెల్లాగా సాహేబువద్దకరిగి) సాహేబుగారూ ! మిఠాయి యేల్లాగిస్తున్నారండి.

సాహేబు — మహరాజ్! ఏక్‌పంప్‌కె నస్ హైనాదేవ్.

దాసు — నాకి పంపులు తెలుపు నవ్వు. మొత్తం అంతా ఎంతకిస్తారు. ఒక్కటేబేరం చెప్పండి.

సాహేబు — మొత్తంఅంతా తీన్ హప్యా ఆఠనా ! మరి బేరం గీరం జాతానై.

దాసు — సరే! మీకెక్కడే వుంచండి. నేను అమ్మత్తాను.

యిది అమ్మేక మీసొమ్ము మీకిస్తాను లాభంవస్తే తీసుకుంటాను. రాత్రి ఏడుఘంటలదాకా అమ్ముతాను. మీకిష్టమేనా!

సాహేబు—అచ్ఛా ! బజానా !

దాసు—యింక అదంతా సున్న. మీరు యిక్కడవుండండి. నేను పారిపోతానా ! (అని అమ్ముచుండును. అందులో కొంత సొకట్రావు అరువుక్రింద పట్టుకుపోవును. రాత్రి సుమారు రారు ఘంటలాయెను.) సాహేబుగారూ ! నేను వచ్చినవేళ మీరు వచ్చిన వేళ మంచిదండి. ఇదంతా సుఖంగా — లాభంగా అమ్ముడై పోయింది. మీకివ్వవలసింది యిస్తానుకాని ముందు కొంచెం టిపిన్ పుచ్చుకుందాంరండి—చాలా ఆకలిగా వుంది. (అని కాఫీహోటలు లోనికి తీసికొనివెళ్ళి కూర్చుండబెట్టి) సాహేబుగారూ! మీకేమికావాలో అయ్యరుతో చెప్పండి తెస్తాడు.


సాహేబు—(మొగిమోటము నటించుచు) హల్లా ! మీకే హద్దండి.

దాసు—అలాకాదు. మీరడగండి. ఒకవేళ నేను తెప్పించి నవిమీకు యిష్టముకావేమో! బెస్టుఅంటే వాడి టేస్టుప్రకారం నడవవల సిందే మీరు తెమ్మన్నదల్లా నాకిష్టమే!

సాహేబు—మీ—హల్లా కెప్తుంగా యింకేంటి. (అని సుమారు సొకయిర్థనూపాయి ఖర్చుగా జుంటీసెను.)

(దాసు తినుచు తినుచు హఠాత్తుగ గొంతుకలో వేలుపెట్టుకొని) ఓః ! ఒక్ ! అబ్బా! వచ్చాను. (అని గబగబ వీధిలోనికిబోవును.)

సాహేబు—అయ్యరునాళ్ రెండుకప్పులకాఫీ దేవ్ జీ! (అని కొంచెం మిఠాయి వంగిచూచి) అరే! ఈయన బయటికి వుమ్మివేసా నానికిపోయి యింకారాడ్! "మహారాజ్! మహారాజ్" అల్లా! జవాబ్ నహీ ! (అని బయటికిబోయి చూచి) అరే ! బామ్మన్ ! అరే ! బామ్మన్! అల్లా! అరెరే! కాకసూస్తువుండగా కళ్ళల్లో ఘుమ్ముకొట్టి



మొదటి రంగము,

(కలకత్తా పట్టణమందలి యొకవీధి.)

(రామదాసు ప్రవేశించును)

అమ్మయ్య! యిప్పటికిప్రాణాలుకుదుటపడ్డాయి. వేశ్యామాతను కీకరించిన విటపుంగవులాగయెల్లాగో అక్కడనుంచి తప్పించుకొని బయట పడ్డాను. అమ్మనాయనో ఎన్నిచిక్కులు. ఎన్నిగండాలు. యెంతకష్టము. యెంతవిచారము — యెంతఆనందము — యెంతలేమి — యెంతభాగ్యం ఛా! వెనకటివేమీ తలచుకోకూడదు. బుద్ధిమంతుడెప్పుడు గతం గత. బహిష్కృత్ పరమసుఖం అనకోవాలి అందుకనే జరిగిపోయిన వాటిని గురించి ఆలోచించను. సరే! ఈ యింముందు సంగతేమిటో ఆలోచించాలి. ఆలోచించడానికేముంది అంతాదైవంమీద భారంవేసి ప్రారంభించాలి వుద్యోగం. ఇంతదూరం తీసుకవచ్చిన దేవుడు యిక్కడ నన్నొక్కణ్ణి పెట్టి యిల్లరికముంచడుకదా! అల్లావుంచదలచుకుంటే అసలక్కడనుంచి తెండాయెత్తేవాడు. మనంత బుద్ధిహీనులముకాము — మనంమాత్రం బుద్ధిహీనులమేమిటి! దైవబలానికి నరబలసాయం ప్రధానాలన్న సూత్రం ప్రకారం — మనకు వాడిచ్చిన బుర్ర చల్లినంతమట్టుకు ఉపయోగించిసాయపడుతూనేయున్నాము. యిదంతాయెందుక? యిప్పుడుకదా క్రమమేదో ఆలోచించాలి. ముందు ఓం ప్రథమంలో అవసరానికి అక్కరకొచ్చేలాగు ఒకహోటలు ఒకబూటు రెండుపుస్తకాలువుండాలి. అబ్బో! వీటన్నిటికి నాదగ్గరవున్న డబ్బుచాలదే! అవిలేకపోతే కాలంగడవదే! మరేదీ వుపాయం! ఒకటుస్తుక్రింద ముందు ఒకనూతికి పనిచేద్దాం. అదినెగ్గిందా ఓ మనమింకకోటలోపాగావేసినట్లే — మన వరొక్కచేతిలో పడినట్టే! ఆ! అదేమిటి అక్కడేబోర్డు కట్టేరు! **To let' Upstair Rooms** (మేడమీది గదులు అద్దెకివ్వబడును) ఓహో! దానిక్రింద ప్లాటుపాపు కాఫీహో

[illegible] కూడా వున్నాయో! ముందు మనం కొంచెం డాబుగా వుండాలి డబ్బుకి వెనుదియ్యకూడదు.

... ...

"ఒరేయి రామదాసు! రామదాసు!"

రామ—ఎవరబ్బా! నన్ను రామదాసు అని పిలుస్తున్నారు. (పరికించి) [illegible] రావా! [illegible] చెప్పక్కర్లేదు [illegible]. నేను రామదాసులో నుండి టోపీదాసులోనికి మారానన్న సంగతి [illegible] కింకా తెలియనట్టుంది. యిది బాగానేవుంది. [illegible] నేను టోపీదాసుగా మారానని తెలియచేయాలి.

సుబ్బా—(దగ్గిరకువచ్చి) ఏమిరా! [illegible] న్నావు. మరిచిపోయావేమిటిరా!

రామ—అమ్మయ్యో! నా ప్రాణమన్న [illegible] న్నాన్రా! నన్ను పిలుస్తా [illegible] రు. యిక్కడ నేను [illegible]

సుబ్బా—[illegible] లో యున్నప్పుడు [illegible] ను. ఏదో [illegible] రు. [illegible]

రామ—[illegible] ! [illegible] వలసిన తీరుగానే వున్నావు! ముందు [illegible] లాడ్జి [illegible] తకిలము [illegible] ది.

సుబ్బా—నేనుండటానికే [illegible] రా! [illegible] మా లాడ్జిలో వుంటున్నావా [illegible] ఆకూలి కెత్తు. అన్నట్టు నువ్విప్పుడేం చేస్తున్నావ్.

రామ—ఇదిగో మొన్నటిదాకా విశాఖపట్నంలో డి.టి.యస్. ఆఫీసులో సెకండు క్లార్కుగా వున్నాను. యిప్పుడు నూరురూపాయిల మీద హెడ్ క్లార్కుగా చేసి యిక్కడ వేశారు.

సుబ్బా—బాగానేవుంది. ఇదిగో! యిదే మా లాడ్జి.

రామ—ఓహో! లాడ్జన్నావు. ఫామిలీ అంతా వుందే!

స — ఓ యస్. త్వరగపదండి ఆలస్యమయితే యేమను కుంటుందోను. అవును ! ఎంతసేపటికి రాకపోతే విసుక్కుంటారు.

ముర — ఆ ! యిక్కడేమాయిల్లు మాటలసందున వచ్చేశాం (పరికించి) ఆ — చూశారా ! అదిగో యెల్లా చూస్తోంది.

స — (పరికించి) ఓ యస్ ! అవును. మీరు అబద్ధము చెప్తా తారా! ఆ! అదిగో! కోపం — సంతోషం — యేడుపు — ఒక్కసారిగా మొగాన్ని కనబడుతున్నాయి.

ముర — అదిగో ! నాకెందుకో సైగచేస్తోంది. వెళ్లివస్తా నుండండి.

స — ఆ వెళ్లరండి ఆ ! యిదిగో ! యిదిగో ! కోపపడకుండా ముందు యీయాభై రూపాయల నోటు యివ్వండి. (అని జేబులోనుండి నోటుతీసి యిచ్చును. మురహరి వెడలును)

... ...

(కమలమణి వీధిగుమ్మములో నిలుచుండి) ఏమండీ ! కానిస్టే బిల్ గారు ? వారిని యింతదూరం తీసుకువచ్చి రోడ్డుమీద నుంచోపెట్టే రు. (పోలీసు కానిస్టేబిల్ను కమలమణి సమీపించి) చూచేవా! వచ్చేరు నువ్విక్కడ వుంటావంటే ఆయన నామాట నమ్మేరు కారు.

కమల — లోపలికి దయచేయమనండి.

పోలీసు — అమ్మయ్యో ! ఆయన కీవిషయాల్లో తగనిభయం

కమల — అందుకనే కాబోలు నన్నువాళ్లయింటికి రమ్మన్నారు.

పోలీసు — నువ్వు బాగా గ్రహించేవు. నువ్వు వారి యింటికి వస్తావంటే నమ్మిక లేక నాచేతి కీవుంగరం యిచ్చి దీనికి దాఖలాగా నీవుంగరం తెమ్మన్నారు ! అదే నన్ను మళ్లీ వెనక్కి పిల్చి యిచ్చింది. (అని వుంగరము నొకదానిని జేబునుండి తీసి యిచ్చును. కమలమణి

దానిని ముద్దుపెట్టుకొని వ్రేలిని ధరించి తన వ్రేలియుంగరమును దీసి యాతని కిచ్చును.

కమల—సరే ! ఇక మీరు వెళ్ళి రాత్రి వస్తానని చెప్పండి. రాత్రి పదిఘంటలకు మీకొకమాటుంటుంది.

(కమలమణి ఇచ్చిన యుంగరమును జేబునందిడికొని కానిస్టేబుల్ యటనుండి బయలుదేరును.)

సబ్ యినస్పెక్టరు కమలమణివైపు జూచుచు రోడ్డుపై నిలబడి యుండును.

(మురహరి ప్రవేశించును.)

ముర — మీరు ఇచ్చిన నోటుయిచ్చాను రాత్రి మీరు యింటికి వస్తే యెవళ్ళన్నా అడ్డగిస్తారని—లేకపోతే మీరు ఇంట్లో వుండి లేరనిపిస్తానేమో అని అనేక చిక్కులుచెప్పింది.

స—(తనలో) పాపం ! ఎంత ప్రేమించింది. (ప్ర) అల్లాగైతే నావుంగరం దాఖాలాగా ఇచ్చిరండి. (అని వుంగిరమును తీసి ఇచ్చును.)

ముర—(వుంగిరమును పుచ్చుకుని) ఇదీ ! నిజమైన ప్రేమకు ఆనవాలు మీరు ఇందాకా వచ్చి నుంచున్నందుకు వచ్చినట్లా రంతయింది.

స—దానికేం ఆవుంగరం ఇవ్వండి నాకింకా చాలా పను లున్నాయి వెళ్లివస్తా.

ముర—చిత్తం. శెలవు.

ఆ అ వ ర ం గ ము.

మొదటిభాగము.

(సముద్రపు టొడ్డున కూర్చుండి రామదాసు ప్రవేశించును.)

"అహా! హా! మాబాగా టోపీవేశాను. అల్లాంటిది ఒక్కొక్కటి రోజురోజూపడితే కోటీశ్వరుడ్ని అవనూ. ముందు ఆయినస్పెక్టరుగారె

జేబులోనుండి పెండిరూపాయి యెగిరి నాచేతులో పడగానే శుభసూచకం అనుకున్నాను అబ్బా ! యెంత సొమ్ము యాభై రూపాయులు ముందు రెండు వుంగరాలు యెటులేదన్నా అరవై రూపాయల వుంటాయి నాగిల్టు వుంగరం క్రింద రూపాయి—బజారు ధరల శేషాలకు టిఫిన్కు వీటి అన్నిటిక్రింద ఒక పది రూపాయిలు పోయినా మొత్తం నూరు రూపాయలు చేతిలో పడ్డాయి. అబ్బా! ఇందులో వెంకడిపాలు బాగా వున్నట్టు తోస్తోంది. కాని న్యాయానికిపోతే కూడదున్నట్టు. నూరు రూపాయలు వచ్చె యని మనం ఆనందం పట్టజాలక చెప్పితే అందులో సగం తేరున్నాంగాను. అందుచేత వాడికివిషయమై యేమాత్రం తెలియనియ్య కూడదు. వాళ్ళుఇద్దరికి నాటోపి మహిమ నేప్పు గాని తెలియాదు. అందుకు యీరాత్రే యెక్కడికన్నా సాంధా యుంచాలి. లేకపోతే ఇది పోలీసువాళ్ళతోకూడ సంబంధం కలిగివుంది గనుక యేం కొంప మునుగు తుందో! సరే! వెళ్ళడంమట్టుకు నిశ్చయం. యెక్కడకు వెళదాము ఇద్దు మెద్రాసు అటు కలకత్తా. ఇటు యమ్. యస్. యమ్. అటు ఏ. యన్. ఆర్. మనమక్కడ ఒక దమ్మిడికన్నా మారము అటు కలత్తాక అక్కడందరు బాబూలే—బాబూన్లో బాబూన్ (అనగా నొక పెద్ద రకపుకోతి) యెవడైతేనేం. ఇదేబాగావుంది. ఎప్పుడువెళ్ళిన పట్టికదిక్కుగానే వెళ్ళాలి. బాబూ బాబూ అంటూమనగ్రంథం సాధించవచ్చును. " ఒరేదాసూ ! యేం ! ఇక్కడ ఒంటరిగా కూర్చున్నావ్ నీకోసం వూరంతా గాలించేను.

దాసు—ఎందుకురా! వెంకట్రావ్రా! అంతాగాలించడం.

వెంక—నేను చెప్పింది యేంచేసావా అని.

దాసు—నువ్వు చెయ్యమన్నట్టుగానే చేసేను.

వెంక—ఏంచేశావురా !

దాసు— నేనులేకపోయినా నువ్వుచెయ్యమన్నట్టు చేశానో లేదో చేపు నీకు తెలుస్తుందిలే.

వెంక—నువ్వెక్కడకుపోతావు ?

దాసు—ఎక్కడికో ! బదరీనారాయణాశ్రమానికి.

వెంక—ఒరేయి. కొంచెము టిఫిన్ యిప్పించవురా!

దాసు—డబ్బులేదురా! అయినానడు. ఇదేనద ఆఖరు.

(అనిఇరువురు కాఫీహోటలునకరుదెంచిరి. టిఫిన్ పుచ్చుకుని దాసు

దాసు స్టేషన్ కుబోయెను.

టోపీదాసు—మొదటిభాగము.

సంపూర్ణము.



సుబ్బా—మొన్ననే వచ్చేరూ! (లోపలికిపోయి) చెప్పే! మీ వదినతో చెప్పు! ఒక స్నేహితుడు వచ్చేడు భోజనానికి (చావిడిలోనికివచ్చి) టోపీదాసు! యిక్కడికి మీవాళ్ళను తీసుకు వస్తావా!

రామ—లేదు! యిక్కడేదో బసచూచి యింకోవారం పదిహేను రోజులో వుందామని ఆలోచిస్తున్నాను. స్నానానికి దారిచూపించరా!

సుబ్బా—యిదిగో! అల్లా స్నానశాలకి వెళ్లు అక్కడ స్నానం. సోపు, తువ్వాలున్నాయి.

(నిష్క్రమించును.)

ఓహో! యిదెవరు? యిది సుబ్బారావుగాడి చెల్లెలుగావును. పాపం ఎంతచిన్నతనంలో విధవరికం వచ్చింది. అందుకేకాబోలు వీళ్లు బ్రహ్మసమాజమతస్థులుకాదూ! అందుకే! తొంగితొంగిచూస్తూ కిందకు కిందకు చూస్తూంటూ—యింతమంది ఆడాళ్ళదగ్గిర మసిలిందికాని నా మనసు యెప్పుడు యిల్లాంటి వికారం పట్టలేదు. యిప్పుడెందుచేతో కలవరపెడుతోంది. అబ్బో! యిదివదలడం కష్టమే! కాని వదిలితేనే కాని గౌరవం నిలవదు. సరే! చూద్దాం! అదుగో సుబ్బారావు పిలుస్తున్నాడు భోజనంచేసి మిగతా విషయాలు ఆలోచిద్దాం.

(నిష్క్రమించును.)

రెండవ రంగము.

(సుబ్బారావు గృహము)

(రామదాసొక గదియందు పరుండి యున్నాడు)

అల్లాగయితే వీటికి టోపీవేస్తామనుకో! మరి వీడింటికి రావడం సున్న! యింకా రావడమేమిటి! వీడింటికి రావడం జేలుకు వెళ్ళడం వక్కటే! యిక్కడికి రాకపోతే యీమహామారి దర్శన ముండదు.

సుశీల ముఖదర్శనం లేకపోతే నాబుద్ధి శూన్యమైపోతుంది. నా తెలివి స్పన్నపోతుంది. యింకేదెదారి గట్టి సమస్యేవచ్చిందే! సూట్లకోసం ఆశపడనా! సుశీలకోసం ఆలోచించనా! యేదెముఖ్యం. ఛా! ఆడ పిశాచాల కళ్ళుపడకూడదు కర్మంచాలక పడితే అంతా ఆభాసురాచకార్యమైపోతుంది. అన్నట్టు సమయానికి పీడుఆఫీసుకుకూడా వెళ్ళాడు మరి రాత్రికి కాని రాడు కాబోలు. బాగానేవుంది. ఆ! కడితేరా చాసు ప్రేమ దొరికినా మంచిమ్యాజిక్ చేద్దునే మ్యాజిక్కు కేముంది! నా బ్రతుకే మ్యాజిక్కులాగుంది. ఒకమతమా — వల్లకాడా — అఖరికిబ్రహ్మసమాజపాడింట్లో కూడ భోంచేశాను. దీనికి తోడు వీళ్లు ఆడాళ్లు సిగ్గూ—బొగ్గూ, నదరు—బెదరు లేకుండ అచ్చంగా లేడీసులాగ సంచరిస్తారు. అందులో నేను చిన్నప్పుడు వీళ్ళింటికి రావడం పోవడం చేత, సుశీల నన్ను బాగా యెరుగును. నేను మరిచిపోయినట్లు అదికూడా మరిచిపోయిందేమో! కాని మళ్ళీ ఆముఖదర్శనం—ఆచూపులుతీరు ఆమాటలచమకు చూస్తే [illegible] కనిపిస్తొంది. ఈ చమకులు గమకుల్ కట్టిపెట్టి [illegible] ఆరంభించాలి. [illegible] సుమారు మూడుగంటలు [illegible] ! ఆహా! [illegible] [illegible]యేను. ఓహో! ఒకేసమయాన్ని భయం—నిర్భయం—

(సుశీల ప్రవేశించి)

"ఏమండీ! రామదాసుగారూ! బాగానిద్రపట్టిందా?"

దాసు — ఓసి! దీనమ్మకడుపు [illegible] యిదావచ్చింది. వులికిపడ్డాను

సుశీల—ఏం! అల్లా తెల్లపోతున్నారు. మీరు మరచేపోయినా మేము మరచిపోలేదు,

దాసు—సుశీలా! ఎంతమాటన్నావ్! నిన్ను నీ అన్నగార్ని మరచిపోవడం అంటే నాబుర్రేను నేను మరచపోయినట్టు—యీప్రపంచకం మరచిపోయినట్టు దైవాన్ని మరచిపోయినట్టు—

సుశీల— అల్లాగే! మీరెల్లా మరచిపోతారు— మేమెల్లా మరచి పోతాం. ఒక్కచోట పెరిగినవాళ్ళం.

దాసు—అందులోను నిన్ను చిన్నప్పుడు యెంత యిదిగా చేరదీసేవాణ్ణి—

సుశీల—నే నదేమీ మరచిపోలేదు. ఒకయింటివాళ్ళలాగవుండే వాళ్ళంకాని మతం మాత్రం వేరుచేసింది.

దాసు—మతానికి యెవరు లెక్కచేస్తారు. యింక నాదగ్గర అల్లాంటిదిలేదు. యీవేళ మీయింట్లో భోంచెయ్యలేదూ!

సుశీల—మీరంతే [illegible] అలాంటిది. యీవేళ మాఅన్నయ్య అదేఅన్నాడు. ఆటిఫిన్ పుచ్చుకోండి—యేం! యేదో ఆలోచిస్తున్నట్టుంది. కాని చెప్పకూడదనిదైతే అడగను.

దాసు—మరో ఆలోచన యేమీలేదు! మునుపటి సంగతులేమన్నా మళ్ళీ జ్ఞాపకానికి వస్తాయేమోఅని తంటాలు పడుతున్నాను. [illegible]

సుశీల—అదేదో చెప్పండి. చెప్పబోయేరు మానేశారే! దానికంత ఆలోచనెందుకు! నాకు తెలిసిన సంగతి యేదీకూడా—మునుపు మాఅన్నయ్యదగ్గిరనా దాస్తానేమోకాని—మీదగ్గిరమాత్రం దాచను మీరేమన్నా రహస్యమని చెప్పేరంటే ఒకళ్ళ చెవిలో వూదను. వేరే మాదగ్గరనే ప్రవర్తింపువాళ్ళలా నన్నెరుగరూ: చిన్నప్పుడు నేనుమీదగ్గర యెల్లా సేవ చేసేదాన్నో మీరెరగరూ

దాసు—అమ్మమ్మ! ఎంతమాటన్నావు. నీసంగతి మాకు పూర్తిగా తెలుసును. మామీద నీకెంత ప్రేముందో నే నిదివరకే గ్రహించాను—

సుశీల—(సిగ్గుపడుచు దలవంచుకొని) ఆకాఫీ పుచ్చుకోండి చల్లారిపోతోంది.

దాసు—(సుశీలను ప్రేమపూర్వకముగా చూచుచు) సుశీలా! యిల్లా కూర్చో! అక్కడ నువ్వు నుంచుంటే నాగుండెలు దడదడ కొట్టుకుంటున్నాయి. యిల్లారా! కూర్చో! కొంచెం ముఖ్యమైన సంగతులున్నాయి మాట్లాడాలి అహా! మరిచిపోయాను - అయినా — ఎంతపొరబాటు (అని వ్రేలు కరచుకొనును-)

సుశీల—(నిలుచున్న చోటునుండి కదలకనే) ఏమిటి మరచి పోయేరు! అదిగో! నామాటలమీద మీకింకా నమ్మకంలేదు. యింత దాకటినుండి చూస్తున్నాను. నాతో మీసందేహ మేమీ చెప్పరు పోనివ్వండి.

దాసు—(మెల్లగా) యింట్లో మీవదిన యేంచేస్తూంది?

సుశీల—(మెల్లగా) అల్లా యెక్కడికో వెళ్లింది—ఈపొరుగున మన దేశస్థులే యింకొళ్ళున్నారులెండి.

దాసు—ఆ! అయితే నావిషయమై నీకు చెప్పవలసిన సమయం యిదే!

సుశీల—[illegible] కనే యిందాకటినుంచి మిమ్మల్ని మీకష్ట సుఖాలు చెప్పి నా[illegible] సంతోషం ఎచారం కలిగించి మీదాన్ని అనిపించండని బతిమాలు[illegible]న్నాను

దాసు—అన్నట్లు [illegible] క సిన్నేదో అడుగుదామనుకొన్నాను అ-అదే!

సుశీల—ఏది! మాఅన్నయ్య సంగతా!

దాసు—నాకు ప్రేమపెట్టి సన్నిదురుగుండా వున్నాటే నాకింకో ళ్ళసంగ తెందుకు! అయితే విశాఖపట్టణంలో వున్నప్పుడు నీకు వివాహం అయిందికదూ!

సుశీల—అవకేమి? దానితోబాటు మొగుడంటూ ఒకడు రావడం అయింది. పోవడం అయింది.

దాసు—(తెల్లపోయి చూచుచు తనలో) అమ్మ నీయమ్మ కడుపుకాల! బ్రహ్మసమాజము కాకుండా బాలవితంతువుల్లో ఫస్టు అయినదని అన్నమాట. అయితే నాటకేప్పి నీకు చాలా అందంగా అమురుతుంది.

సుశీల— ఏమిటల్లా చూస్తున్నారు! ఈసంగతి మీకాశ్చర్యంగా వున్నదన్నమాట! యిది మీకెరగనిదే మరకదూ?

దాసు—అరెర్రే! నాకీసంగతి తెలియనేలేదు. అంతపనిజరిగిందా! అన్నా! పాపము. అంతపనిజరిగిందా!

సుశీల—(ముఖము చట్లే చికోసి వికటముగా నవ్వుచు) అంతపని జరుగుతుందని నేను మాటేననుకున్నాను. ఆయనయెప్పుడూకూడా నా మాటవిని రోజూ రోజుకు రెండు రూపాయలు—

దాసు—కాని—ఆ - గోమతి! రోజుకు రెండు రూపాయ లేమిటి?

సుశీల—మీకెరగనిదేముంది! బాలింతపుచ్చుకునేవారు! అదే ఆఖరి సంవత్సరంగా నాచేతి గాజులు లాగేసింది.

దాసు—ఆ! అల్లాగా! అయితే అతనికి తమ్ముడు వొకడుండాలి వున్నాడా కదూ.

సుశీల—ఆ! వున్నాడు. మంచివాడు. పోరుపొందూలేకుండా నెలనో నామనోవర్తి నాకు పారేస్తున్నాడు.

దాసు— (పెదవులు కొరుచుకుంటూ అయితే దీనిదగ్గర యేమాత్రమో డబ్బుండితీరుతుంది) మనోవర్తి యిస్తున్నాడా? యేమాత్రం?

సుశీల—ఏముంది! సాలుకి నూటయేభై రూపాయలు— రెండుమూడు డించుమించుగా పంపిస్తున్నాడు అవిక్కడే బ్యాంకిలో వేస్తున్నాను.

"సుశీలా! తెలుసా నియ్యవే"

సుశీల—మరి నేను వెడతానండి. మళ్లీ కలుసుకుంటాను. అదిగో! మావదినవచ్చింది. (అనినిష్క్రమించును.)

మూడవ రంగము.

(కలకత్తాయందలి యొకబజారు)

(రామదాసొక కాఫీహోటలునందు కూర్చుని యుండును)

"అన్నా! మాగొప్ప చిక్కొచ్చింది ఇప్పుడు రెండు విషయాలు నాబుర్రలోను తుఫాను పుట్టిస్తున్నాయి. మొదటిది—సుశీల దగ్గిర చాలా డబ్బుంది. అదెల్లాగన్నా సంపాదించాలి. రెండోది — సుశీల అనాథ బాలిక—అంతే కాకుండా ఆడపిల్ల—అంతే కాకుండా సుబ్బారావు నన్ను స్నేహితుడులాగ తలుస్తూ మంచిమర్యాద చేస్తున్నాడు. లేకపోతే యీగుర్రాల్ని తినేరోజుల్లో చుట్టాల్నిగాని స్నేహితుడినిగాని గుమ్మం తొక్కనిస్తారా! ఇటువంటి సమాచారంలో నాకేమీ పాలిపోవటంలేదు. డబ్బుంటుందా ఆశగావుంది నేనలా అంటే వచ్చేతానేగాని డబ్బంటే ఆశేమొదనుంచీ నాకురా! అంతేకావుంది. కాని కొంతమంది పైకిచెప్పుకోక లోపలలోపలే కుమ్మిచస్తారు. నాలాంటి వెర్రిబాగులాడు బడబడ వాగుతాడు. ఏమీ చిగురు మొగలు తెలియని చిన్నపిల్లాడుకూడా కాని ఇచ్చినాగాని తల్లిని తండ్రిని పట్టుకుని తన చిన్నిచేతులుతోటి ఘట్టిగా కొడతాడు. లపూఫకాకి లవణమన్నముతింటే డబ్బుఖర్చయిపోతుందని — ఏమాత్రం కూడబెట్టినా కూడబెట్టిందేలాని—లవణం మానివేసి అన్నం తింటున్నాడు (కూడా నా కట్టే పన్నుకుంటేమకాని మాంసనరస కినాన్ని అనుకుందాం) ఇంక నాకు డబ్బుమీద ఆశవుందంటే మనేమిటా నిరుద్ధంలేదు. సరే! దానికేం! ముందు కొచ్చినలపినపని చేసో మానాలి మళ్ళీ రెండే పశ్నలు సుశీలకు సుబ్బారావుకు టోపీ

వెయ్యడమా?—మానడమా? వాళ్ళిద్దరుకూడా చాలా మంచివాళ్ళు అందులోనూ నే వాళ్ళింటికి —నా చిన్నతనంలో— వెళ్ళి వాళ్ళమ్మ (అప్పటికి బ్రతికుండేది) పొయ్యివూదుతూ చెంగున ముసివేసుకొని వెన కాల పడవేసుకున్న రూపాయి—రూపాయిలాగా విప్పటనుని పారిపోవడం కూడా వీళ్ళకి తెలుసును. అంతే వీళ్ళకి నాను చిన్నప్పటినుండి జోక్యం వుంగన్నమాట. అందుచేత ప్రస్తుతంలో వీళ్ళని మోసగించకూడదు. ఛా! ఛా! తిన్నయింటి వాసాలు లెక్కపెట్టేడన్నసామెత నాలాంటివాడ్ని చూసే పుట్టిందనుకుంటాను. ఛా! యింకోళ్ళనన్నా గుల్లారుచేస్తా— చల్లగా సుశీలతో మాట్లాడుతూ సంతోషంగా కాలక్షేపము చేస్తాను. (ప్రకాశముగా) బాగా ఘురమ్ చాయి తీసుకు రా!

(వీథిలో) న్యూసుపేపర్—న్యూస్ పేపర్. అని అమ్ముచుండును. హోటలుపందు గూర్చున్నవాడొక దబ్బానిని కొనును. నా మిత్రులు చలువురు వానిచుట్టును చేరుదురు.)

ప్రకాశము—(పేపరు నటునటు త్రిప్పి త్రిప్పి) హాయ్ ? [illegible] [illegible].

కృష్ణయ్యగారు—ఏమిటండి? అంతగొప్ప చిత్రమైన సంగతేమైనా జరిగిందా.

శాస్త్రియు—ఏమిటేమి—చిత్రమేమిటో చెప్పరాదా!

ప్రకాశము—ఏదో దేశములోనుండి ఒకడు—వాడి పేరు తెలియదట—ఒకపోలీసు సబ్ యినస్పెక్టరుని—ఆ యినస్పెక్టరు విశాఖ పట్టణములో వుంటున్నాడట—వాడికి బాగా ఒక యుక్తి సాయంగా టోపీవేసాడట—కాని పాపము యినస్పెక్టరు మాత్రం మోసమిచ్చి యమ్మా యెవ్వరికి తెలియనివ్వలేదట. తరువాత ఒకడు—బహుశా వాడే యినస్పెక్టరుకు టోపీవేసినవాడే అయివుంటాడు—అప్పుడో ప్రసన్న కమలమణి అనే భోగందానికి ఆగోజునే మాయకబుర్లుచెప్పి ఒక

విలువైన వుంగరం పట్టుకు పోయేడట. యీవేళ తనకు జరిగిన మోసాన్నిగురించి సిగ్గు, లజ్జ, లేకుండ పబ్లిక్ చేసి పోలీసువాళ్ళకి తెలియ బర్చేటప్పటికి ఒక బొంబాయితురక తన్నొకడు మోసంచేసి మిరాయి అంతా ఎత్తుకుపోయినట్టుగా తెలియజేసేడట. ఈగ్రంథం అంతా పూరిలో పోక్క పుక్కిటి పురాణంలోకి యెక్కుతూవుంటే ఒక ఆప్టీషియను వచ్చి వారంరోజులకిత్రితం ఒకడు తన ఆడవాళ్లిను బుట్టలోపెట్టి ఒక డజను కొంపు గ్లాసెస్ యెత్తుకుపోయ్యేడని రిపోర్టు చేసినాడట. సరే! మాటమీద మాటొచ్చి మన వెర్రిసాహెబు యినస్పెక్టరు గార్కి టుట్కటోపీ పడిన విషయముకూడా తెలియవచ్చిందట. యీ అసహాయశూరుడ్ని పట్టుకోడాన్కి యిప్పుడు పోలీసాళ్లు దేశమంతా గాలించేస్తున్నారట.

ద్వి—నిజంగా చిత్రింగానేవుందిరా! భాయి! సరే! యింకో ట్రిల్ చెపువు. యీవేళ పేసరుకొంటే డబ్బుదండగలేదు.

రామదాసు—(అవాక్తై వినినంతనే గుండె ఝల్లుమని) ఆఁరే! యిదేంగోడవ, యిల్లాతిరిగింది కాలచక్రం తిరిగి నన్ను పూరావ గాలేస్తుంది పడేటప్పు అసలు డబ్బులకి చస్తూవుంటె యీ గ్రహచార సోమ మంతా నామీద పడుతోంది పాపము. నాకర్మ్రవు నావిషయమై యింతవరకెవళ్ళకీ చెప్పలేదన్నమాట. వాడూగాని యెవళ్ళకి చెప్పక పోతే వీళ్లుకాదు—యింకోయిన్ని రాజ్యాలలోవున్న పోలీసాళ్ళందరు వచ్చి వెదకినా—ఆఖరుకు డిటెక్టివ్‌లు విశ్వప్రయత్నాలు చేసి బుర్రలు నేలనేసికొట్టుకొన్నా నేదొరకను. అంతమట్టుకు నిశ్చయంగా—నిర్భ యంగా చెపుతాను. ఆ! ఆ! అదేమిటి! వాళ్లల్లా ఆశ్చర్యపడుతున్నారు మళ్లీ యింకో చిత్రమేమన్నా వుందేమిటి, అదీ మనమే విందాం! యింకోటికినయం నూతనచిత్రము మనకు—యింకోళ్లు చెప్పనక్కరలేకుండా తెలుస్తున్నాయి. సరే కానీ—

తృతీయుడు — ఏమిటిరా! మళ్ళీ చెప్పు!

ప్రథముడు — వీడికె యేళ్ళతో బాటు బుద్ధికుక్కవతనం వృద్ధవు తోంది.

ద్వితీయుడు — ఏవుందిరా! నువ్వు పదేపదే తర్కించి అడిగిన శాస్త్రిన్ని వీళ్లిల్లా యేడిపిస్తూనే వుంటారు. యింతలో మహా యేం పనేమున్నది రంగూన్ ప్యాసింజరు స్టీమరు వచ్చే జనివారంనాడుగాని బయలుదేరదట.

తృతీయుడు — ఎక్కడనుంచి —

ద్వితీయుడు — సిమెంటు మీదనుంచి — విశాఖపట్టణం నుంచి.

తృతీయుడు — ఎక్కడికి?

ద్వితీయుడు — ఔనురా! నువ్వు చెప్పినట్టుగా వీడు త్రివేధవా!

తృతీయుడు — తిడితే తిట్టావుగాని చెప్పదూ!

ప్రథముడు — యిక్కడికేనోయి చచ్చుపీనుగా! చిన్నతనంలాగ అస్తమానూ పీక్కుతింటావు.

రామదాసు (మెల్లగా అచ్చటనుండి బయలుదేరి) ఆహా! [illegible] యిప్పుడేమిటి ఆలోచన! ఎల్లాగైనా సుశీలను [illegible] దానివగ్గిరవున్నడబ్బులాక్కుని వ్యవహరించాలి తరవాత వ్యవహారం యెల్లాపరిణమించినా యిబ్బంది వుండదు. సరే? ముందు యింటికెళ్లి యెత్తువేద్దాం! అదిసరిగా నడిచిందంటే తరువాత పని యెక్కడ నడవాలో ఆలోచించుకోవచ్చు. సుశీలను మోసం చేయడానికి బుద్ధివుండడంలేదు గాని తప్పనిసరి వచ్చింది.

(అని నిష్క్రమించును)

——

నాలుగవ రంగము. (మొదటిభాగము.)

సుబ్బారావు యింటియందలి గది

రామదాసు—సుబ్బారావు (ప్ర)

సుబ్బా—రామదాసూ! యీవేళ మీ ఆఫీసరు క్యాంపు వెడతున్నాడటకదూ? నువ్వుకూడా వెడతావా!

దాసు—యీ క్యాంపులికి తిరగలేక నాప్రాణం పోతోందిరా! అదేకాకుండ యిపుడో చిన్నపీకలాట వచ్చింది.

సుబ్బా—యీవేళ మొదట నిన్నుచూడగానేయేదోవచ్చిందిరా అనుకున్నాను? నువ్వేదోమోస్తరుగా వున్నావు.

దాసు—అదేరా నీతో చెప్పబోతున్నాను. నీకంటె తోడు నీడ యీవూర్లో నాకు యెవరున్నారు. మొన్న ఈవూరువచ్చి ఆఫీసుకువెళ్లకుండా పడుకున్నాను. యెరుగుదువుకదూ!

సుబ్బా—ఆ!ఆ! దానికిప్పుడేమన్నా అజమాయిషీవచ్చిందేమి?

దాసు—యింకారావడమేమిటి! నేను యెవళ్లని యీపట్నాళ్లోయెరుగనుకదా నన్నెరుగున్న వాళ్ళెవరూరారనుకున్నాను. నేను యెరక్కపోయినా నన్ను యెరుగున్నవాళ్లు చాలామందివున్నారని యిప్పటికి తోచింది. యెల్లాతెలిసిందో యీకబురు మెల్లిగా డి.టి.యస్. కు తెలిసింది. అక్కడనుంచి వాడు నాకాండక్టు సర్టిఫికెట్టును యెపోలిజీని ప్రొడ్యూసు చెయ్యమని రోజూ తోమేస్తున్నాడు. యిదిఆఖరురోజు. ఈవేళచూపించాలి. అందాకా క్యాంపువెళ్లడు. అదిచూపించేనంటే వాడు పోతాడు. ఈసారినే వెళ్లనక్కరలేదులే! యింకోడున్నాడు. వాడుపోయేడంటే రెండురోజులుతెరిపిగా కూర్చోవచ్చు.

సుబ్బా—అల్లాగా! సనిభాగ్యుడుచెప్పేడురా నీస గతి అయితే నాసహాయం యిప్పుడేమన్నావుందా!

దాసు—యిప్పుడు కావలసివచ్చింది నిసాయమే! మొదటనుంచి నీసహాయమే.

సుబ్బా—అయితే యిప్పుడేమి చెయ్యమంటావు.

దాసు—చెయ్యడానికి యేముంది! రెండుముక్కలు రాసియ్యి.

సుబ్బా—ఏమనిరాయాలో చెప్పు, యిదెంతపని.

దాసు—ఏముంది ఫలానివాడు చాలమంచివాడు. వీడు నమ్మకస్తుడు. యిదినామనస్పూర్తిగా చెప్పేవిషయం. యింతేరాయి చాలు. యేదో వాడిమొగాన్ని కొట్టేనంటే మరినావ్రాసుకురాదు.

(రామదాసుచెప్పినప్రకారం సుబ్బారావువ్రాసి సంతకముచేసియిచ్చును)

దాసు—బాగానేవుంది! మరినే—

(... లినుండి) ... వులయిందిలేవడి. రామదాసుగార్నికూడా ...

(యిరువురు నిష్క్రమింతురు.)

(... రెండవభాగము)

(సుబ్బారావు గృహమందలి యొకగది)

(సుశీలయు రామదాసు ప్రవేశింతురు)

సుశీల—(చిరునవ్వుతో) ఏమండీ! రామదాసుగారూ! ఆఫీసునుండి యింత పెందరాళే వచ్చేరు.

దాసు—ఏముంది! ఏమీలేదూ! మామూలేమది.

సుశీల—యిదిగో! మొదలుపెట్టేరు. మీమనసులోవున్న సంగతి ... చెప్పరు. అంతా గుట్టుగావుంటారు. అన్నట్టు యింకో సంగతి అడుగుదామనుకొన్నాను నామతి మండినట్టేవుంది! నేనడిగిన దానికి మీరేమన్నా జవాబు యివ్వడమంటూవుంటేకదూ! నే నడిగిన దానికి ప్రయోజనం!

దాసు—అడుగు. నీయిష్టమొచ్చిన ప్రశ్నలడుగు. అన్నిటికి జవాబిచ్చే పోతాను.

సుశీల—యెక్కడికి పోతారు? ప్రస్తుతం మీసంగతంతాచాలా చిత్రంగావుందండి.

దాసు—నువ్వడిగే ప్రశ్న యిదేనా! దీనికి ముందేమన్నా అడుగుతావా!

సుశీల—నాకీనిబంధనలేమిటి?! అయినా మీయిష్ట ప్రకారమే కానివ్వండి. ఆ! మీకు వివాహమయిందా! నే వినలేదు.

దాసు—నాకు వివాహమయిందీ లేనిదీకూడ నీకు తెలియదన్నమాట.

సుశీల—అచ్చే! తెలియదు. తెలిసుంటే అడుగుతానా! నేనెప్పుడూ వినలేదు

దాసు—నాపెళ్లికాందే—అయితే మీకుత్తరం వ్రాయనను కొన్నావా!

సుశీల—అల్లాగా! మీరీవేళ యిల్లా విచారంగా వున్నారే. మీరు వద్దన్నా అడగడంమాత్రం మాననులెండి.

దాసు—యేముంది. ఇక నే నిక్కడున్న రెండు రోజులూ నువ్వు నాతో మాట్లాడకుండా వెరుసుగావుందూ. నాకుపకారం చేసిన దానివవుతావు.

సుశీల—(చిన్నబోయి) యేం! నాతో మాట్లాడితే మిమ్మల్ని యెవరన్నా యేమన్నా అన్నారేమిటి!

దాసు—ఛా! ఛా! లేదు.

సుశీల—అయితే మరెందుకు వేరుగావుండాలి.

దాసు—అల్లా వేరుగావుంటేనేకాని నావుద్యోగం సాగించడం కష్టంగావుంది.

సుశీల—(మరికొంచము దగ్గరగావచ్చి) దీనికి దానికి సంబంధమేమిటి?

దాసు—నువ్వు నాతో కలిసి మెలసి వుంటూవుంటే నిన్ను వదిలి ఒకనిముషమన్నా వుండలేకపోతున్నాను.

సుశీల—(సిగ్గుచే దలవంచుకొని) మీరన్నీ యిల్లాంటిమాటలే అంటారు.

దాసు—నేను చెప్పేదాకా చంపుతావు. చెప్పితే అదంతా విని ఆఖరికి అబద్ధమంటావు. నీతోటి అంతా చిక్కే.

సుశీల—అయితే ఆఫీసుకువెళ్ళి వచ్చేకే నాతో మాట్లాడుతూ వుండండి.

దాసు—నేనుకూడా అల్లాచేద్దామనే అనుకున్నాను. కాని యికముందు అల్లాసాగనట్లు కనిపిస్తోంది.

సుశీల—(కోపమును-విచారమును ముఖమున వ్యక్తపరుచుచు) [illegible] అన్నీసాగుతాయి. కాని అంతా మీ యిష్టంతో సాగుతుంది గనుక మీచిత్తమొచ్చినట్లుగా అంటారు. అల్లాగే కానివ్వండి. అంతా నేనూ కనిపెడుతూనే వున్నాను. మొదట వచ్చినప్పుడున్నట్లుగా యిప్పుడు నామీద మీ కంత మక్కువ లేదు. సరిలెండి. ఒకబాలను యిల్లా యేడ్పించడం మీకు న్యాయముకాదు. మిమ్మల్ని యెంతమంచిగా అడిగినా అంతా గూఢంగానే చెపుతారు. నేనాఖరికి విరోధినైపోయాను.

దాసు—సుశీలా! నేనుచెప్పేంది వినకుండా అల్లా కంట తడి పెట్టుకుంటావెందుకు.

సుశీల—[illegible] రు చెప్పేదేముంది. పోనివ్వండి. మీరు నాతో నేమీ [illegible] లేదు. (అని వెళ్ళిపోబోవును.)

దాసు—(చెయ్యిబట్టుకొని ఆపి) చెప్పుతూవుంటే వినకుండా తొందరపడతావు. యిక్కడనుంచి నాకు ట్రాన్స్ఫరయిపోయింది.

సుశీల—(ముఖము చిట్లించుకొని) యీమాత్రానికేనా! సరే! మీరెక్కడకు వెడితే నేకూడా అక్కడికి వస్తాను.

దాసు—ఎక్కడికి ట్రాన్స్ఫరయిందని అడగవేం!

సుశీల—యింక అడగవలసిన పనేముంది. మీరెక్కడికి వెడితే నేకూడా అక్కడికి వస్తాను.

దాసు—అక్కడికి నువ్వురాలేవు. నే—

సుశీల—(విచారముతో) నిన్ను తీసికుని వెళ్ళడం నాకిష్టం లేదండానికి బదులుగా నువ్వురాలేవంటారేం! పబ్లిక్‌గా చెప్పండి? ఆ తరువాత వుద్యోగమో—సన్యోగమో మీరు చూచుకోండి. నుయ్యో—గొయ్యో నేను చూసుకుంటాను.

దాసు—సుశీలా! యెందుకిల్లా పరితపిస్తావు. నేను రంగము—మోర్ మేక్—యిదంతా యెందుకు—బర్మాదేశంతా తిరిగి తిరిగి మళ్ళీ యీనెల—యీవారం—యీ రోజు—యీ పూట—యీగంట—[illegible] గాని కలకత్తా చేరుకోను. [illegible] నా మాట నిజంగా —[illegible] చెప్పేది విను—

సుశీల—రామచంద్ర గారూ! నా మాట కొంచెం వినండి. యిక్కడ నా దగ్గరవున్న డబ్బంతా కట్టుకొస్తాను. యిదిగో! నగలు కట్టి—నన్ను చెప్పనివ్వండి—నా దగ్గర వుంది. యీవన్నీ పెట్టి సుబ్బరంగా పెళ్లి చేసుకొని సుఖంగా అక్కడే వుండిపోదాం, అక్కడనుంచి ట్రాన్స్ఫరయిపోయినా యిక్కడకి రావద్దు. అంతగా తప్పనిసరయితే ఆ వుద్యోగానికి సలాం కొట్టుదురుగాని. అంతేగాని మీకోసం యిక్కడ నేను యేడుస్తూ కన్నీళ్లు తుడుచుకుంటూ కూర్చుంటాననుకొన్నారా!

దాసు—ఒకవేళ నీతో చెప్పకుండా వెళ్ళిపోతే యేంచాస్తావు సుశీలా!

సుశీల—అల్లాటికోరిక పెట్టకండి!

దాసు—మాటవరసకంటూను. దొంగసని మీ అన్నయ్యతో చెప్పి పోలీసాళ్ళకి అప్పగిస్తావా!

సుశీల—మీరు నన్నేమిచేసినా సరే మిమ్మల్ని కష్టపెట్టడం నా కిష్టంలేదు. నా బొందెలో ప్రాణాలుండగా మీకు విచారం కలిగించను. వీటన్నిటికేంగాని నామాటేమి చెప్పేరు! నాకింక ముసుగులో గుద్దులాడ పనికిరాదు. నా ప్రేమ పైకి చెప్పేశాను. నను గౌరవించినాసరే! అవమానపరచినాసరే!

దాసు—సరే! యింక నీయిష్టప్రకారం కానియ్యి. నీ సౌఖ్యం మాత్రం ముందు ఆలోచించుకోవాలి. తరువాత యేమనుకొన్నా లాభంలేదు. జాగ్రత్తగా ఆలోచించుకో! (వీధివంకజూచి) సాయంత్రం పడినట్లుంది. అల్లా బజారులోకిపోయి వస్తాను.

(అని నిష్క్రమించును.)

అయిదవరంగము—(మొదటిభాగము)

(రంగూన్ నందలి యొక వీధి)

(రామదాసొక మేడపై కూర్చొని యుండును)

"అన్నా! భగవంతుని చిద్విలాస మెల్లాగుందో—అదృష్టరేఖ యెల్లాగుందో అల్లా జరిగితీరాలికదా! యీమధ్యస్థంగా యెంత తన్నుకులాడిచచ్చినా యేమిలాభంలేదు. యింతవేదాంతం యిపుడు నేచెప్తోంటే అందరికీ వెళాకోళంగా వుంటుంది— వుంటుందేమిటి—వుండి తీరుతుంది. ప్రస్తుతంలో నాదంతా మెట్టవేదాంతంలాగ కనిపిస్తుంది కాని నిజానికి, యిగంతా అనుభవంలోనికి వచ్చిందే!

ఆహా! యింత ఆనందముగా—యింతసౌఖ్యంగా (కొంచెం లోపము వున్నప్పటికీ) యింత గౌరవంగా నే నిల్లా కూర్చుంటానని యెప్పుడన్నా—కల్లోనన్నా అనుకున్నానా! దీనికింతకీ కారణం సుశీలే! ముందు నాపాలిటి పెద్దమ్మ ఆరూపంగా వచ్చిందనుకున్నాను గాని ప్రస్తుతంలో చిన్నమ్మలాగే కనిపిస్తోంది. అబ్బా! ఎంత పాపంచేశాను. ఆ దానను యెంత దుఃఖపెట్టేను. ఒక్కమాటుగా రెండువేలరూపాయిల నగలు—మూడువందల కరుకువెండి రూపాయిలు—పాపం—డబ్బు కోసం, నగలకోసం, అందులోనూ ఆడపుట్టుకే నగలంటే ప్రాణం—అందుకు తేడావస్తే చేసుకున్న మొగుణ్ణికూడా యీన్యంగా చూస్తారు—గడ్డిపరకలాగుచూస్తారు—అల్లాంటిస్థితిలో సుశీల నగలు, డబ్బు యెత్తుకొచ్చేశాను. ఆడబ్బుకోసం, నాకోసం, యెంత పరితపిస్తోందో! ఆదుఃఖమంతా నాకు తగలదూ! తప్పకుండా తగుల్తుంది. కాని ఆసమయ మల్లాంటిది. చేతులోనాడబ్బులేదు. బయటికె వెడదామంటే పోలీసాళ్లు వెతుకుతున్నారు—యిక పట్టుకుంటారు. అంతకష్టదశలో అల్లాచెయ్యక తప్పిందికాదు.

అయ్యో! సుశీల! సుశీల నాకింక మరుపురాదు. అంతేకాకుండా యింకోళ్ళమీదికి నామనసుపోదు. యెల్లాపోతుంది. అంతరాత్మకపద్దూ ఆజ్ఞాలేదూ! ఈఅదృష్టమంతాయెవరెమూలాన్ని పట్టిందోయెవరికన్నీళ్ళు (దూరాన్నుంచయిన) దీనిమీద అభిషేకం చెయ్యబడుతున్నాయో! దానికిమాత్రం తెలియదు. యిన్ని తెలుసుండి యింకోళ్ల అందము, చందమూ యెల్లా మెచ్చుకుంటుంది. నేను మనసులో సుశీలరూపంచూచుకుంటూ మాట్లాడుకుంటూ ఆసౌఖ్యం అనుభవిస్తాను. అంతే కాని జీవుడు హరించేదాక యింకో ఆడదాన్ని కన్నెత్తిచూడరు. యింత మట్టుకు దైవముఖంచూసి ప్రమాణం చేస్తాను. ముమ్మాటికి నిజం.

ఏము! సుశీల తెల్లవారగనే లేచి యిల్లంతా చూచుకుని

యేమనుకుందో! నే కనిపించకపోతే—నగలపెట్టె కనిపించకపోతే యెంత యేడ్చిందో! అబ్బా! ప్రేమ—దయ—అంటే యెరగని నాకు కూడా అవన్నీ తలుచుకుంటే కళ్ళమ్మట నీళ్ళు వస్తున్నాయి. నాసంగతంతా వాళ్ళ అన్నయ్యతో చెప్పిందో! లేదో! ఇహ మళ్ళీ చెప్పదనుకుంటాను. చెప్పితే యిప్పుడు నన్నిల్లా బ్రతకనిస్తారా! ఈపాటికి రంగూనులో కాలెట్టి సుఖంగా ఆరుమాసాలు పదిరోజులు జరిగేకన్న జేలులో నిష్టంగా యీ ఆరుమాసాల పదిరోజులు జరిగివుండును. సుశీల మనసు నిర్మలమైనది. కాబట్టే నాయందు దానికి నిజమైన ప్రేమ వుంది గాఢమున్నది దానిదగ్గర పనికిరాదు. అందుకనే నే నెప్పుడన్నా మర్మం పెట్టి మాట్లాడితే నా ముద్దుసుశీలకు కొండంత కోపంవచ్చేది. దీపం పెట్టి దానిపేరు తలుచుకోకపోతే దీపాలారిపోతాయి.

వచ్చేటప్పుడు యింకో తెలివితేటలయిన పనిచేశాను. సుశీల దగ్గిర వాయిదా పెట్టి వచ్చేను. అప్పటికి యేలాగైనా అక్కడికి జేరుకుని దానికి నగలో—లేకపోతే అంతడబ్బో—అబ్బే! డబ్బే యిచ్చేద్దాం—యిచ్చి వాళ్లందరినీ సంతోషపెట్టాలి.

పాపం! సుబ్బారావు వుత్త అమాయకుడు. నాకు వుద్యోగం వుందంటే నిజమనుకుని నమ్మేడు. నన్నెంతో ఆదరించాడు. అల్లాంటి వాడ్ని మోసంచేసినందుకు యిపుడెంతన్నా విచారిస్తున్నాను. కాని లాభంలేదు. ఎప్పటికన్నా వాడికాళ్లమీద పడి తప్పని వప్పుకునేదాకా నాకు నిజమైన సంతోషం లేదు—తృప్తిలేదు. వాడప్పుడు నన్ను తన యింటికి తీసుకువెళ్ళకపోతే—మలమల మాడి చద్దును. అంతేకాకండా వాడప్పుడాకాగితం రాసివ్వకపోతే బ్యాంకులోనుండి డబ్బు రాకపోయియుండును. ఆసమయానికి దైవము అన్నీ అలా సమకూర్చేడు.

ఆ! నామనసులోకి యింకోటేదో జ్ఞాపకానికి వస్తోంది. అన్నా ఎంత ద్రోహం! ఎంత ద్రోహం! వెంకట్రావుని మరిచిపోతున్నాను.

దీనికంతటికి ముందుకారకుడు వెంకట్రావే! పాపము! నావిషయమై పోలీసాళ్లు నాలికె పెనుక్కొచ్చినా యేమీ చెప్పేడుకాడు. స్నేహం అంటే అలావుండాలి. విశ్వాసానికి వాడు కుక్క. అందుకు సందేహం లేదు. లేకపోతే అంత డబ్బు తీసుకుని ఒక ఎర్రినియేగానన్నా యివ్వనందుకు మరొకడయితే నా గుట్టుమట్టులు—వూరి పేరులు—అన్ని బయిటికి చెప్పేయ్యడా! మొత్తంమీదికి అటువంటి స్నేహితుడు నాకు మరొకడు దొరకడు. వాణ్ని యెలాగన్నా బాగుచెయ్యాలి. మొదట్లో వాడు నామూలంగానే పాడయ్యేడు. అప్పట్లో దైవయత్నం అలా వుంది గనుక ఆలాచేసెను. యిప్పుడు యెలాచెయ్యమని దారి చూపిస్తాడో అలాచేస్తాను. అయినా వాణ్ని యిటువంటి సమయంలో మరచిపోవడం నాది బుద్ధితక్కువే!

(బయటనుండి) బాబూ క్రిష్ణాజీ మహారాజ్! మోటారుకారు సిద్ధంగావుంది.

రామ—ఓహో! కారునచ్చినట్టుంది. సరే యెల్లాగయితే అల్లా అవుతుంది. వీళ్ళనెవళ్ళనీ మరిచిపోకుండా యెల్లాగో సుఖపెట్టాలి.

(అని మోటారుకారులో నెక్కి యెచ్చటికో వెడలిపోవును.)

ఆరవ రంగము—(రెండవభాగము)

(విశాఖపట్టణమందలి రయిల్వే స్టేషను)

(జీర్ణవస్త్రధారియై వెంకట్రావు ప్రవేశించును.)

"అయ్యో! ఎంతనిర్భాగ్యుణ్ని. దుష్ట సహవాసాలుచేసి—దూబరగొండిగా తిరిగి మానాయనగారు యిచ్చిన నాలుగువేల రూపాయిల ఆస్తి పాడుచేసాను. ప్రస్తుతంలో పొట్టగడవడం కష్టంగావుంది. యెక్కడకన్నా గుమాస్తాగా పోదామా అంటే యీకాలంలో వుద్యో

గాలే పుట్టటంలేదు ఒకవేళ యెక్కడన్నా కర్మించాలక దొరికితే మాత్రం నాదగ్గిర పూర్తిగా అక్షరంముక్కలేదు. ఎప్పుడన్నా—నన్ను కొట్టినా! తిట్టినా! బడికి వెళ్ళి చదువుకున్నానా! అబ్బే! అప్పుడు కళ్ళు పొరలుకమ్మేయి. చదువు అక్కరలేకుండానే యీస్నేహితుల వెంట తిరుగుతూ బ్రతికిపోదామనుకున్నాను. అపుడు యేబోగంమేళందగ్గిర చూచినా నేనే! ఏకాఫీహోటలులో చూచినా నేనే! ఏసందులో చూచినా నేనే! ఏగోందిలో చూచినా నేనే! విశాఖపట్టణం అంతా నేనే అయి మసిలాను. వాటన్నిటికి ఫలితంగా ఒళ్ళంతా ఒకవిధంగా కనిపించేలాగు చినిగిపోయిన చొక్కా—గోద్దుతోలుకంటె అద్దానంగా వున్న పంచి—మాసినతల—తెలురాగానే కూలీ కూలీ అంటూ కేకవేస్తూ నేనూ!—మళ్ళి యీవూళ్ళోనే—యీస్టేషనులోనే తిరుగుతున్నాను. యిదివరకటిస్నేహితులు మొఖమెత్తిచూడనన్నా చూడరు. వాళ్ళకెంతగోటు—ఎంతనీటు—అవన్నీ అణగిపోతాయిలే! అదికూడా నాకళ్లతో నేనేచూస్తాను. ఎప్పటికో ఒకనాటికి వాళ్లుకూడా నాలాగ తయారయి—అఖరికి యీవుద్యోగంకూడా కాళీలేకపోతే అడుక్కుతింటూ పోతారు, అల్లాకాకపోతే నేను చెవితెగ్గోసుకొని పోతను.

అయ్యో! అనిర్భాగ్యుడు—రామదాసు—యేమిచేస్తున్నాడో—యేజేలులోవున్నాడో! వాళ్లక్కడకొట్టి తిడుతోంటే వాడిగుట్టంతా నేను బయలుపెట్టేననుకొని నన్నెంత తిడుతున్నాడో! వాడు, నేను పాడయిపోతుంటే, యేదో యింత టిఫినికి—యింట్లోది పట్టుకురాకుండా దారిచూపిస్తూండేవాడు. వాడు యేమయ్యేడో కూడా తెలియదు. వాడిక్కడవుంటె నాకీగతి పట్టనివ్వడు. తాను కష్టపడన్నా నన్ను గౌరవంగా పోషిస్తాడు. ఆహా! యిదేమిటి! యెన్నడూలేనిది యీవేళ కుడికన్నదురుతుంది. దానికితోడు అరికాలులో దురదలేచింది. ఒకవేళ దాసు కనిపిస్తాడేమో! వాడ్ని యీజేలుకు తీసుకొస్తారేమో!

పాపం! నాకు అవమానం వచ్చిందని ఆబోగందానికి టోపీవేసి వేడిపించేడు. అందుచేత వీడి కన్నిపాట్లు వచ్చేయి. దీనికంతటికీమూలం నేనే గదా! నన్నెంత తిడుతున్నాడో! పోనీ ఆ తిట్లలోనైనా వాడు నన్ను తలపెట్టుతూవుంటే నాకానందమే! అదిగో! రైలు వస్తూందికామోసు రెక్కవాలింది. యిప్పుడెదో కర్మం. రయిలువాళ్ళకి పన్నుకడితేనేకాని ప్లాటుఫారంమీద మూటను మొయ్యనివ్వరు. దీనికి నాదగ్గిర సొమ్ము లేదు. అయ్యయ్యో! దేవుడు నన్ను యెన్నివిధాల దుఃఖపెడదామనుకొన్నాడో అన్నివిధాల పాతాళలోకింలోకి లాగుకొస్తున్నాడు. (అని కన్నీళ్లు కార్చును. యింతలో రైలు వచ్చును)

"బాబూ. ఆ పెట్టె నాన్నెత్తి కెత్తండి బాబూ! బాబూ! ఆ పెట్టె నాన్నెత్తి కెత్తండి (అని కూలి యొకడు పెద్దమనుజుని చేతిలోని పెట్టెను లాగుకొనబోవును)

పెద్ద—(కోపముతో) ఛీ! ఫో! కూలీ! అక్కర లేదని చెపుతూవుంటే (అని మొఖముదెస చూచి తెల్లబోయి) ఆ! ఆ నిజమే!

కూలి—ఆ! రామా! (అని దగ్గరగా కౌగిలించుకొనును)

దాసు—అయ్యో! నిజంగా నాకొడుకేనే! అయ్యో! యిల్లా వున్నావేరా!

వెంక—నా కర్మము. చేసుకున్న పాపము.

దాసు—నడు మాయింటికి.

వెంక—మా యిక్కడకాదు.

దాసు—యేమయింది.

వెంక—అమ్మేశాను. అప్పులు తీర్చేశాను.

దాసు—మరి మీ రెక్కడుంటున్నారు?

వెంక—యింకా మేమెవరము?

దాసు—మీాఅమ్మగారు.

వెంక—మాఅమ్మ కాలంచేసింది.

దాసు—(విచారంతో) అయ్యో ! బెంగపెట్టుకుని చనిపో యిందిరా ! అయ్యయ్యో ! ఎంతఘోరవార్త విన్నానురా! నాసంతోషం అంతా చచ్చిపోయింది. యింకా మీాఅమ్మగారి కాళ్ళమీాద పడి నా తప్పులు క్షమించమని ప్రార్థిద్దామనుకున్నాను. నేను నిర్భాగ్యుణ్ణిరా! అయ్యో! అయ్యో! (అని కంట తడిపెట్టుకొనును)

వెంక—(కన్నులు తుడుచుకొనుచు) యింకేమీా లాభంలేదు. ఓరోయ్! బండీ!

దాసు—అబ్బీ! వాళ్లేరుకు బండీకట్టు.

వెంక—వాళ్లేరుకు యెందుకురా! యీావిడ యెవరు.

దాసు—బండియెక్కండి చెప్తాను.

(ముగ్గురు బండియెక్కుదురు. బండీపోవుచుండును)

వెంక—యీావిడగారెవరు?

దాసు—నే చెప్పబోయేదదే! యీావిడమూాలాన్నే యింత అదృష్టంపట్టింది. అప్పట్లో కృష్ణాజీ కంపెని అని క్రికెట్ నాటకం స్టీమరు మీాద యెల్లుండిపోయినం గిన్నెలువచ్చేయి చూశావా!

వెంక—ఆ ! బాగా యెరుగుదును. అది యెయ్యడానికి నేను కూడా వెళ్లేను.

దాసు—(విచారంతో) తమ్ముడూ ! నువ్వింకా సంగతులు చెప్పకు. నాకు దుఃఖం వస్తోంది.

వెంక—సరే ! సరే! నీచరిత్ర చెప్పు.

దాసు—ఆకంపెనీకి ప్రొప్రయిటరును నేనే!

వెంక—ఆ! ఆ! నిజమే!

దాసు—అ! నిజమేరా ! యిందులో అబద్ధంలేదు (అని కలకత్తాలోని సంగతియు తాను రంగూనుజేరుకొన్న విషయమును దెలియ జేసి) రంగూనులో ముందు నేషనల్ మెల్యూమినమ్ కంపెనీలో గుమాస్తాగా వున్నాను. అందులోవుండే అందులో షేరుహోల్డరయినాను. అక్కడ ఒకకంపెనీ దివాలా అవుతూంటే—దానికి నే పట్టుకు వెళ్లిన రెండువేలరూపాయలు—అవి యీవిడేయిచ్చింది—ముదుపు పెట్టి అది నిలబెట్టి అక్కడనుంచి నా పేరుమీద—అంటే అక్కడకు వెళ్లేక నాపేరు మార్చేసుకుని బాబూ కృష్ణాజీ అని పెట్టుకున్నానులే. ఆపేరుమీద నడుపుతున్నాను. యిదంతా ఒక ఆరుమాసాల ... జరుగుతోంది. మొన్నకలకత్తావచ్చి యీవిడ్ని వివాహం చేసు ... నికి—ముందు నువ్వుకూడా వుండాలికదా నిన్ను పిల్చుకు పోదాం ... యిద్దరం బయలుదేరి వచ్చేము. శుభముహూర్తం ... యింకా నాలుగు రోజులుంది. నువ్వింక నాతో వచ్చేయి. వాల్తేరులో బట్టలు కొనిస్తాను. కట్టుకో—రంగం రా! వచ్చి నా కంపెనీలో మేనేజరుగావుండు. (వెంకటాద్రివు ఆనందబాష్పములు కార్చుచు రాఘుదాసుని కౌగలించుకొని యట్టె కూర్చుండును)

రెండవ భాగము

సమాప్తము.



శ్రీ హనుమాన్ ప్రెస్, రాజమండ్రి.